# 500.

పల్లవి: ఆనందముతో - స్తుతియించెదము
ప్రభు యేసు పాదముల - పూజింతుము

1. మరణాంధకార లోకములోన
సాతాను చెరలో నేనుండగ
తప్పిపోయిన నన్ను వెదకి రక్షించి
నీ ఘనత కొరకై యేర్పరచితివి ॥ఆనంద॥

2. నరకాగ్ని పాలాయె నా ప్రాణము
తప్పించుకొను మార్గము లేకుండగా
నీ రక్తము కార్చి ప్రాణ త్యాగముతో
భరియించలేని బాధను యోర్చితివి॥ఆనంద॥

3. విలువైన ప్రేమ కనబరచితివి
నా ఘోర పాపములు క్షమియించితివి
ప్రభుక్రీస్తు సన్నిధి నిత్యము నుండు
ఆశను నాకెంతో కలిగించితివి ॥ఆనంద॥

4. గర్భమున నేను రూపొందక మునుపే
నా దేవ నీవు నన్నెంచుకొని
ఈ లోక సంబంధ బంధము తెంచి
పరలోక ద్వారము తెరచితివి ॥ఆనంద॥

5. అరణ్యమందు నడచిన గాని
యెండిన నేలను నిలచిన గాని
పరలోక తండ్రి మారని ప్రేమను
వర్ణించుచు గురి యొద్దకు పరుగెత్తుదును॥ఆనంద॥